తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## స్వర్ణరథంపై విహరించిన గణనాథుడు



కాణిపాకం, జూన్ 25 ప్రభాతవార్త: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో మంగళ వారం రాత్రి సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాథుడు సర్వాలంకృతుడై బంగారురథంపై అధిరోహించి ఆలయ మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు దఫాలుగా సంకటహర చతుర్థి వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి స్వామి వారికి స్వర్ణ రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ఏఈఓ విద్యాసాదం రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, అర్చకులు పాల్గొన్నారు.

## ముత్యాలహారాలతో గంగమ్మ దర్శనం

తిరుపతి,జూన్ 25 ప్రభాతవార్త: తిరుపతినగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మను జాతర వేడుకల్లో చివరి ఐదవమంగళవారం ముత్యాలతో అలంకరించారు. వేకువజామున గంగమ్మకు విశేష అబిషేకాలుచేశారు. ఆలయ అర్చకులు అమ్మవారిని పలురకాల పుష్పాలు, ముత్యాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఈఓ మమత భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకునేలా చూశారు.



# కుప్పం చరిత్ర తిరగరాస్తా ..

- సిఎం చంద్రబాబునాయుడు
- అభివృద్ధి పరుగులెత్తిస్తా..
- ఏడాది కల్లా కృష్ణా జలాలు వచ్చేలా చూస్తా !!
- సాధ్యమైనంత త్వరగా ఎయిర్‌పోర్టు నిర్మాణం..
- ద్రవిడ వర్సిటీని ప్రక్షాళన చేస్తా !!
- కుప్పంపై ముఖ్యమంత్రి చంద్రన్న వరాల జల్లులు





కుప్పం బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, హాజరైన జనం

కుప్పం, జూన్ 25 ప్రభాతవార్త

కుప్పం నుంచి ఎనిమిదిసార్లు నేను పోటీ చేశా.. నేను వచ్చినా రాకున్నా నాపై విశ్వాసంతో కుప్పం ప్రజలు తిరుగులేని విజయాలు అందిస్తూ నిజాయితీ నిరూపించుకున్నారని అలాంటి కుప్పం చరిత్ర తిరగరాస్తానని, కుప్పం ప్రజల మనస్సులో చిరస్థాయిగా ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం కుప్పం బస్టాండు ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన బహిరంగసభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. కుప్పం నియోజకవర్గంలో వంద కాదు ఎన్నికోట్లయినా ఖర్చు చేసి అభివృద్ధి పరుగులెత్తిస్తానని ప్రకటించారు. కుప్పం ప్రాంత ప్రజలు, రైతుల తాగు,సాగునీటి అవసరాల కోసం ఏడాది కల్లా కుప్పానికి కృష్ణా జలాలు వచ్చేలా చూస్తానని ప్రకటించారు. చివరి పాయింట్ పరమసముద్రం దాకా నీరు తెచ్చి చెరువులు నింపుతామన్నారు. కుప్పం ప్రాంతంలోని యామనూరు, మాదనపల్లి వద్ద 1 టిఎంసి నీటి నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టులను మంజూరు చేస్తామన్నారు. పాలారు నదిపై అవసరం ఉన్న చోట చెక్‌డ్యాములు నిర్మించి రైతులకు నీరందిస్తామన్నారు. తన పాలనలో 730కి.మీ.లదూరంలో ఉన్న శ్రీశైలం నుంచి వి.కోట దాకా నీరు తెస్తే ఐదేళ్ల వైకాపా పాలనలో 5కి.మీల.దూరం కూడా పనులు చేయలేదని కృష్ణా జలాల పేరిట మాజీ సిఎం జగన్ వేసిన సినిమా సెట్టింగులు ప్రజలే చూశారన్నారు. కుప్పంలో సాధ్యమైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరిగేలా చూస్తామని ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో పండే పళ్లు, కూరగాయలు, వాణిజ్య ఉత్పత్తులు ఇతర ప్రాంతాలకు ఎగుమతి అయ్యేలా చూస్తామన్నారు. రాష్ట్రముఖ్యమంత్రిగా నాలుగుసారి ప్రమాణస్వీకారం చేశాక అమరావతి, పోలవరం ప్రాజెక్టులను చూశానని ప్రత్యక్ష దేవుళ్లు అయిన కుప్పం ప్రజలను చూడాలని కుప్పం ప్రజల ఆశీస్సులకోసమే తాను వచ్చానని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కుప్పంలో వైఎస్సార్సీ శ్రేణులు రౌడీయిజం చేస్తే అదే వారికి కడపటి రోజు అని, రౌడీయిజాన్ని తాను సహించనని సిఎం చంద్రబాబునాయుడు హెచ్చరించారు. తాను కుప్పం వస్తే జిఓ నెం 1 తెచ్చి కేసులు పెట్టారని, కార్యకర్తలను జైల్లో పెట్టారని ఇది కార్యకర్తలు మరచిపోతారా అని ప్రశ్నించారు. కుప్పంలో అవినీతి, హింస, అరాచకాలు పెరగడానికి వీల్లేదన్నారు.

**అభివృద్ధికి శ్రీకారం చుట్టింది మనమే :**

1989లో తాను తొలిసారి కుప్పం ఎమ్మెల్యేగా గెలిచానని అప్పట్లో పలమనేరు -కుప్పం ఒకే సింగిల్‌రోడ్ ఉండేదన్నారు. కుప్పంలో రోడ్లు, స్కూళ్లు ఉండేవి కాదని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. 1995లో అధికారంలో వచ్చాక కుప్పాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టింది తామేనన్నారు. కుప్పంలో ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు డ్రైన్లు, జంక్షన్లు ఏర్పాటుచేసి పరిశుద్ధ నగరంగా చేస్తానని ప్రకటించారు. కుప్పం నియోజకవర్గానికి వ్యవసాయాధారిత పరిశ్రమలు తీసుకొస్తానని సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించారు. అలాగే రోజూ 10లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అయ్యేలా ఆలోచనలు చేస్తున్నామని కుప్పంలో పాడి, కోళ్లు, గొర్రెల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తామన్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఏర్పాటుచేసి ఐఎఎస్ అధికారిని నియమిస్తానని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పంలో ఆధునాతన బస్‌స్టేషన్ నిర్మించి ఎసి బస్సులు తెప్పిస్తామన్నారు. అలాగే బెంగళూరు - కుప్పం మధ్య ఫోర్‌లైన్ రోడ్లు వేయిస్తామని పేర్కొన్నారు. విద్యానిలయమైన ద్రవిడ వర్సిటీని వైకాపా పాలనలో భ్రష్టు పట్టించారని సిఎం చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 254మందికి జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెచ్చారని తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు అందేలా చూస్తానన్నారు.కుప్పంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్లు, షాదీ ఖానాకు ఆర్థికసాయం అందిస్తామన్నారు.కుప్పంలో బిసి, ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లను వారంలోగా బాగు చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, థామస్, భానుప్రకాష్, గురజాల జగన్మోహన్, ఆదిమూలం, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, పరిశీలకుడు ఖాదర్ బాషా, రాష్ట్ర నేతలు గౌనివారి శ్రీనివాసులు, డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సికె బాబు, గాంధీ, చల్లాబాబురెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్, మండల పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, విశ్వనాథనాయుడు, బాబు, కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్, సెల్వరాజ్, సోమశేఖర్, సురేష్, వేలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుని చక్రస్నానం

### ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు





అప్పలాయగుంటలో వైభవంగా చక్రస్నానం, మాడవీధి ఉత్సవంలో ప్రసన్న వేంకటేశ్వరుడు

వడమాలపేట, జూన్ 25 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం చక్రస్నానంతో వైభవంగా ముగిశాయి. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పల్లకి ఉత్సవం జరిగింది. శ్రీనివాసుడు ఉభయదేవేరులతో పల్లకిలో కొలువుదీరి మాడవీధుల్లో విహరించారు. 9 గంటలకు తిరిగి వాహన మండపం చేరుకున్న స్వామివారికి ఉభయ దేవేరులకు స్నపన తిరుమంజనం గావించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం జరిగింది. ఉదయం 10.30 గంటలకు స్వామివారితో పాటు చక్ర తాళ్వారులకు చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి తరలివచ్చిన భక్తులు స్వామి వారితో పాటు పుష్కరిణీలో స్నానం చేసి మోక్షం పొందారు. సాయంత్రం 6 గంటలకు నవసంధి, మాడవీధి ఉత్సవం నిర్వహించారు. 7 గంటలకు ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. అర్చక బహుమానంతో అప్పలాయగుంటలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో ఏఈవో రమేష్, సూపరింటెంఎడంట్‌శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, రమణాచార్యులు, వేదపండితులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు తప్పని తిప్పలు

### అవసరాలకు మించి భద్రతా సిబ్బంది: భక్తుల సమస్యలు యధాతథం

శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అవసరాలకు మించి సిబ్బంది, భద్రతా సిబ్బంది, స్వీపర్లు ఇతర సిబ్బంది ఉన్నారు.కానీ సంస్కరణల అమలులో అటెండర్ నుంచి అధికారి వరకు వైఫల్యాలు కొట్టవచ్చినట్లు కనబడుతుంది. ముఖ్యంగా ఆలయానికి నాలుగోగేటు నుంచి ప్రవేశించే భక్తులు, నిష్క్రమించే భక్తుల తిప్పలు వర్ణనాతీంగా మారింది, విఐపిల వాహనాల రద్దీతో సామాన్యభక్తుల తిప్పలు ఎవరికి చెప్పుకోవాలి? శివయ్యా! అంటూ వాపోతున్నారు.

**సిఆర్‌ఓ కార్యాలయం తరలింపు:**

శ్రీకాళహస్తీశ్వరుని పరిపాలనా భవనాల్లో అందరికి అందుబాటులో ఉండటానికి లక్షలు వెచ్చించి రూపొందించిన సిఆర్‌ఓ కార్యాలయంలో సిబ్బంది కనీసం ఏడాది కూడా విధులు నిర్వహించలేదు. భక్తులకు అందుబాటులో లేని చోటుకు సిఆర్‌ఓ కార్యాలయం మార్చారు. ఎందుకు మార్చారో? ఎవరి కోసం మార్చారో ముక్కంటీశునికే ఎరుక. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు, అతిథుల భద్రత కోసం అంచనాలకు మించి భద్రతా సిబ్బందిని వివిధ రూపాల్లో ఏర్పాటు చేసుకున్నారు. సెక్యూరిటి పేరుతో ఓ 200 మందిని, అలాగే హోం గార్డులు, ఎస్‌పిఎఫ్ అంటూ నియమించుకున్నారు. అయితే ఇంత మంది సిబ్బంది ఉన్నా సంస్కరణల్లేవు. విఐపిల వాహనాలు ఎంచక్కా రయ్ అంటూ పరిపాలనా భవనాల్లో ఇఓ కార్యాలయం వద్దకు పరుగులు తీస్తున్నాయి. వాటితో పాటు ద్విచక్రవాహనాలతో కార్యాలయం ప్రాంతం నిండిపోతుంది. ఇక నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**ట్రాఫిక్ గురించి ఎందుకు పట్టించుకోరు?**

శ్రీకాళహస్తీశ్వరాలయం భద్రత సిబ్బందికి నెలకు లక్షలకు లక్షలు వెచ్చిస్తున్నారు. జీతాల రూపంలో చెల్లిస్తున్నారు.ఎంత మంది సిబ్బంది ఉన్నా సిసి కెమెరాలు స్థంభానికి ఒకటి అమర్చినా సన్నిధివీధిలో నిత్యం ట్రాఫిక్‌కు



నాల్గవ గేట్ వద్ద రోడ్డు మధ్యలో పూల కుండీలు

ఇబ్బంది ఏర్పడుతుంది.కానీ పట్టించుకునే దిక్కులేదు. దేవస్థానం అధికారులేమో కార్యాలయం వదలి బయటకు రారు.ఓ వైపు మాడుపగుల గొట్టే ఎండలతో తల్లడిల్లుతూ గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అసలే ఇరుకు రోడ్లు దానికి తోడు నాల్గవ గేటు దాటిన తరువాత మధ్యలో పూల కుండీలతో తిప్పలు తప్పటం లేదు.ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తిస్తే ఇబ్బందులు ఉండదు.పోలీసు అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సి ఉంది.

# తిరుపతిలో ఆకతాయిలు...రౌడీల ఆగడాలు షురూ!

### ప్రధాన కూడళ్ళలో కనిపించని విజువల్ పోలీసింగ్
### పోలీసుఅధికారులకు బదిలీ గుబులుతో బీట్‌లకు గప్‌చుప్



ప్రభాతవార్త-తిరుపతి: యాత్రాస్థలం....విద్యాకేంద్రం తిరుపతినగరంలో ఆకతాయిలు...రౌడీమూకలు ఆగడాలు మొదలయ్యాయి. ముఖ్యంగా బస్టాపు ప్రాంతాల్లో, కళాశాలలు, విద్యాసంస్థల పరిసరాల్లోని కూడళ్ళతోబాటు ప్రధాన మార్గాల్లోని కూడళ్ళలో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళ మకాంవేసి యువతులు, విద్యార్థినులు,మహిళలను వెంబడించడం. ద్విచక్రవాహనాల్లో రేసింగ్‌ల్లా దూసుకెళ్ళడం చేస్తున్నారు. విద్యాసంవత్సరం ఆరంభమయినా తిరుపతి నగరంలో యువతులు, విద్యార్థినులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కనీసం కూడళ్ళలో అస్సలు గస్తీ కనిపించడంలేదు. ముఖ్యంగా తిరుపతి నగరంలోని గాంధీరోడ్డు, వివిమహల్‌రోడ్డు, బాలాజీకాలనీ, ప్రకాశంరోడ్డు, పద్మావతి మహిళ జూనియర్ కళాశాలకెళ్ళే కూడలి, వెస్ట్‌చర్చికూడలి, పద్మావతి నగర్‌కూడలి,మహిళ విశ్వవిద్యాలయంకెళ్ళే మార్గం, ఎస్వీయూనివర్సిటీ బస్టాప్, డైరీఫామ్ ప్రాంతాల్లో ఆకతాయిలు ఆగడాలు మరీ పెచ్చుమీరిపోతున్నాయి. తిరుపతి నగరంలో పోలీసు అధికారులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళ విజువల్‌పోలీసింగ్ నిర్వహించాలని పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ ఆదేశిస్తున్నా కార్యాచరణ అమలుకావడం లేదు. కనీసం సాయంత్రం వేళల్లో రోడ్లపై పోలీసులు ఉండరంటే ఆశ్చర్యపోవలసిన విషయం లేదు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఎస్ఐ, సిఐ, డిఎస్పీ, అదనపు ఎస్పీ,ఎస్పీ స్థాయి అధికారులకు బదిలీల గుబులు ఉండటంతో క్రిందిస్థాయిలో సిబ్బంది విధుల నిర్వహణపై కొంత ఆసక్తిచూపడం లేదు. కనీసం రోడ్లపై పోలీసులు ఉండటంలేదనే విషయం కూడా తెలుసుకోలేకపోతున్నారు. సాయంత్రం 4.30గంటల నుండి 6గంటల వరకు విద్యాసంస్థలు, కళాశాలలు, యూనివర్సిటీలు ఉన్న మార్గాల్లో పోలీసుల బీట్ నిర్వహించి, మకాం పెట్టిన ఆకతాయిలు, రౌడీమూకలను పట్టుకుని చర్యలు తీసుకుంటే కొంతవరకు భయం ఉంటుందని విద్యార్థినుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు. పైగా తిరుపతి నగరం ప్రశాంతతకు మారుపేరు. అలాంటి నగరంలో బయటిప్రాంతాలనుండి వచ్చి చదువుకుంటున్న విద్యార్థినులు ఉన్నారు.వీరంతా బయటకు రావాలంటే రౌడీమూకల ఆగడాలకు భయపడుతున్నారు. ప్రధానకూడళ్ళలో ఉదయం. సాయంత్రం వేళల్లో సంబంధిత పోలీసులు, మహిళ పోలీసులతో గస్తీ నిర్వహించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎవరికీ!

- ఉమ్మడి చిత్తూరు నుండి నుండి ఎమ్మెల్సీ పదవిపై పలువురి ఆశలు
- పుంగనూరు నుండి చల్లా రామచంద్రారెడ్డి లేదా తిరుపతి నుండి సుగుణమ్మలకు అవకాశం!
- వీరిద్దరికీ లేకుంటే చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ పేరు పరిశీలన

చిత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈ పదవులపై కన్నేసిన అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నిక కావడానికి తమకు వున్న మార్గాలకు ముమ్మరం చేశారు. శానసమండలిలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ కావడంతో ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ఎన్నుకోనున్నారు. శాసనసభలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ వుండటంతో ప్రస్తుతం ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఆ పార్టీకే దక్కనున్నాయి. ఈ మేరకు ఈ ఎన్నికలకు మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండగా జులై 12వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. శాసన మండలిలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కావడం, ప్రస్తుతం ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్సీలుగా ఎవ్వరు లేకపోవడంతో ఒక ఎమ్మెల్సీ స్థానంను పార్టీ అధిష్టానం ఉమ్మడి చిత్తూరు జిల్లాకు కేటాయించవచ్చునని పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఒకవేళ ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి ఒక ఎమ్మెల్సీ స్థానం భర్తీ చేయడానికి పార్టీ అధిష్టానం అంగీకరిస్తే ఆ అదృష్టం ఎవరికి వరిస్తుందనే విషయంపై ప్రస్తుతం విస్తృతంగా చర్చ జరుగుతుంది. జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ స్థానాలు వుండగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో 13 స్థానాలను తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. పుంగనూరులో మాత్రం ఓటమి పాలైంది. ఇక్కడి నుండి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన చల్లా రామచంద్రారెడ్డిని ఎమ్మెల్సీగా ఎంపిక చేసే అవకాశం వుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. పుంగనూరులో మరో ఐదేళ్ళ పాటు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ధీటుగా ఎదుర్కొవాలంటే చల్లా బాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాల్సిందేనని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. అలాగే ఎన్నికల సీట్ల సర్దుబాటులో భాగంగా తిరుపతి అసెంబ్లీ స్థానంను తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీకి కేటాయించింది. ఇక్కడి నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సర్వం సిద్ధం చేసుకొన్నారు. అయితే పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం మేరకు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుపతి అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షం జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు విజయం కోసం శ్రమించారు. ఈ మేరకు ప్రస్తుతం మ్మెల్యే కోటా నుండి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం కన్పిస్తుంది. అలాగే చిత్తూరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమైన సిఆర్ రాజన్ ప్రయత్నించారు. అయితే రాజకీయ సమీకరణల్లో భాగంగా ఇక్కడి నుండి పార్టీ అధిష్టానం గురజాల జగన్మోహన్‌నాయుడుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు అప్పటికే సిఆర్ రాజన్‌కు పార్టీ అధిష్టానం జిల్లా పార్టీ అధ్యక్ష స్థానంకు కట్టబెట్టి గౌరవించింది. అయినప్పటికీ పార్టీ అధికారంలోకి వస్తే తనకు మరొక అవకాశం కల్పిస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడిన ప్రారంభంలోనే ఎమ్మెల్సీ పదవి తీసుకుంటే ఎలా వుంటుందని ఆయన అనుచరులతో చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో శాసన మండలిలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఒక స్థానం కేటాయించి ఎవరినైనా ఎంపిక చేస్తారా! లేక ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవులు పొందడానికి అర్హులు ఎవ్వరు లేదని నిర్ణయించి తిరస్కరిస్తారా! రెండు రోజుల్లో తేలిపోనుంది.

## కుప్పం అభివృద్ధిపై సియం చంద్రబాబుకు సమగ్రనివేదిక అందజేత



కుప్పం రూరల్,జూన్ 25 ప్రభాతవార్త

కుప్పం నియోజక వర్గాన్ని సమగ్రంగా అబివృద్ధి పరచేందుకు రూపొందించిన నివేధికను సాయిమాతా సేవ్ట్రస్టు జగధీష్‌బాబు మంగళవారం నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు.కుప్పం ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్మార్ట్‌సిటీ జాబితాలో చేర్చి కుప్పంనియోజక వర్గం అభివృద్ధి చేయాలని,మినీ సాఫ్ట్‌వెర్ హైటెక్ సిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

## సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి తుది ఎన్నికల వ్యయ వివరాలను సమర్పించాలి

డిఆర్‌ఓ పెంచల కిషోర్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు 2024లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసిన అభ్యంర్థిలు వారి తుది ఎన్నికల వ్యయ వివరాలను, అకౌంట్ల వివరాలను ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై పార్టీల ప్రతినిధులతో, అసిస్టెంట్ ఎక్స్పెండించర్ అధికారులతో డిఆర్‌ఓ పెంచలకిషోర్ జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి చరణ్ రుద్రరాజుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి ఎన్నికల ఖర్చుకు సంబంధించి తుది వ్యయ వివరాలను, అకౌంటు వివరాలను ఈ నెల 30వ తేదీలోగా సంబంధిత నియోజకవర్గ వ్యయ పరిశీలకులకు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలక అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

కాణిపాకం, జూన్ 25 ప్రభాతవార్త:



సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సురేంద్రగుప్తా మంగళ వారం కుటుంసమేతంగా సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఆల య దర్శనార్ధం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు విగ్నేష్, బాబు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విరబూసిన బ్రహ్మకమలాలు

చౌడేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త



అరుదుగా విరబూసే బ్రహ్మకమలాలు వికసించి అందరినీ ఆకర్షిస్తున్నాయి. మేకలచిన్నేపల్లి తులసమ్మ ఇంటి వద్ద బ్రహ్మకమలాలు విరగ్గాసాయి. రాత్రిళ్ళు మాత్రమే పూసే బ్రహ్మకమలాలు చెట్టులోని ఆకునుంచి పూలు వికసించి సువాసన వెదజల్లుతూ చూపరులను ఆకట్టుకొంటున్నాయి.

## గుండెజబ్బుతో బాధపడుతున్న మహిళకు సిఎం చంద్రబాబు భరోసా

శాంతిపురం, జూన్ 25 ప్రభాతవార్త



మండలంలోని తుమ్మిశిరోడ్డులో ఉంటున్న భాస్కర్‌శెట్టి భార్య చైతన్య (37) గుండెజబ్బుతో బాధపడుతుండగా ఆమె ఆరోగ్యానికి సంబంధించి తగు సాయం అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. మంగళవారం మండలంలోని తుమ్మిశి మీదుగా సిఎం చంద్రబాబు కాన్వాయ్ రాగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ వినతితో సిఎం చంద్రబాబు చైతన్యను పరామర్శించారు. దాదాపు ఇప్పటికే మూడు లక్షల వ్యయం అయిందని తమకు ఆర్థికస్థోమత లేదని వారు పేర్కొనగా స్పందించిన సిఎం చంద్రబాబునాయుడు తగు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో భాస్కర్‌శెట్టి దంపతులు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఐటియు అధ్వర్యంలో కార్మికులకు శిక్షణ తరగతులు

చిత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త

చిత్తూరు నగరంలో ఈనెల 29,30 తేదీల్లో సిఐటియు కార్యాలయంలో రాజకీయ తరగతులు జరుగుతాయని జిల్లా కార్యదర్శి సురేంద్రన్ తెలిపారు. ఈతరగతులకు జిల్లాలోని అంగన్‌వాడీ, విఓఎలు, ఆశ, మద్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు, ఆటో, బిల్డింగ్ హమాలీలు,విఆర్ఎలు, కార్మిక యూనియన్లు హాజరు కావాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు సిఐటియు రాష్ట్ర నేతలు నరసింహారావు, దడాల సుబ్బారావు హాజరవుతారన్నారు. వివరాలకు 9381376796నెంబరును సంప్రదించాలని కోరారు.

## నూతన సిఐలుగా జిటి నాయుడు.. మల్లేష్ యాదవ్ బాధ్యతలు

కుప్పంరూరల్, జూన్ 25 ప్రభాతవార్త



కుప్పం అర్బన్ సిఐగా జిటి నాయుడు, రూరల్ సిఐగా మల్లేష్ యాదవ్‌లు బాధ్యతలు చేపట్టారు. కుప్పంలో సిఐలుగా పనిచేస్తున్న రమణ, ఈశ్వర్‌రెడ్డిలను అనంపురం రేంజ్ విఆర్‌కు బదిలీ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో అనంతపురం రేంజ్ డిఐజి డా॥ షిమోషి ఉత్తర్వుల మేరకు కొత్త సిఐలుగా జిటి. నాయుడు, మల్లేష్‌యాదవ్‌లు బాధ్యతలు చేపట్టారు. కాగా కుప్ప ం డివిజన్ పరిధిలో ఉన్న నాలుగు పోలీస్‌స్టేషన్లకు సైతం నేడో, రేపో కొత్త ఎస్సైలను నియమించనున్నారు.

## సంకల్పసిద్ధివినాయకుని ఆశీస్సులుండాలి

-సంకష్టచతుర్ధశి పూజలు



తిరుపతి,జూన్ 25ప్రభాతవార్త:

విఘ్నాలకు అధిపతి వినాయకుని ఆశీస్సులతో అందరికీ సత్ఫలితాలు కలగాలని, సంకష్టచతుర్ధశిరోజు వినాయకుని దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. సంకష్టహరచతుర్ధశి సందర్భంగా మంగళవారం వినాయకసాగర్‌లోని సంకల్పవరసిద్ధి వినాయకునికిప్రత్యేక అభిషేకాలు. పూజలు నిర్వహించారు. రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, సురేష్‌స్వామి,తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, డిపి ఆనంద్,వాసు, కొండె చంగారెడ్డి, విజయలక్ష్మి, వాసుదేవరెడ్డి,శాంతి తదితరులు వినాయకునికి విశేష పూజలుచేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. సంకష్టహరచతుర్ధశిన వినాయకుని ఆశీస్సులందుకుంటు కష్టాలు తొలగి శుభాలు కలిగిస్తాడని తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## దగ్గుమళ్ల పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా ఎంపికపై హర్షం

కాణిపాకం, జూన్ 25 ప్రభాతవార్త:



చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక కావడంతో జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్‌స్వేరో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో అద్భుతమైన పాలన అందించే దిశగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు మంచి సమర్థత కలిగిన నాయకులకు తగిన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఉన్నత విద్యావంతులు, మాజీ ఐఆర్ఎస్ అధికారి అయిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావును పార్లమెటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక చేయడం హర్షనీయమన్నారు.

## అంకితభావానికి నిదర్శనమే పట్టణం సాధించిన ప్రగతి

-మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ పి.వివిఎస్.మూర్తి

పుంగనూరు,జూన్ 25 ప్రభాతవార్త :



అంకితభావంతో అధికారులు,సిబ్బంది పనిచేస్తే, ప్రభుత్వం ప్రజల కోసం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పుంగనూరు మున్సిపాలిటీ నిరూపించిందని అనంతపురం రీజియన్ డైరెక్టర్ పివివిఎస్ మూర్తి అన్నారు. మంగళవారం ఉదయం ఆయన పట్టణంలో ఆకస్మిక పర్యటనలు నిర్వహించారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులు పరిశీలించారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిసు_న్న పుంగమ్మ ట్యాంక్ బండ్ పార్క్‌తో పాటూ వివిధ పనులు పరిశీలించారు. మున్సిపాలిటీ ఇప్పటి వరకు ఆమోదించబడి పూర్తిచేసిన పనులను ప్రతే ్యకంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు,నిర్మాణాలు సాగిన విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులు,సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ప్రజా సమస్యలపై సచివాలయాల పాత్రపై సిబ్బందికి పలు సూచనలిచ్చారు. సచివాలయాల సిబ్బంది కార్యాలయానికే పరిమితం కాదని, వారు తమ వార్డుల పరిధిలోని ప్రధాన సమస్యలపై అధ్యయనం చేయాలన్నారు. ఈసందర్భంగా కమీషనర్ నర్సింహప్రసాద్ పనితీరును ఆయన అభినందించారు. సమావేశంలో డిఇఇ మహేష్,ఎఇ కృష్ణకుమార్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్యతో పాటూ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

## బ్రాహ్మణుల స్మశానవాటికకు దారి కోసం వినతి

పుంగనూరు,జూన్ 25 ప్రభాతవార్త :



పట్టణంలో నివసిస్తున్న వందలాది బ్రాహ్మణ కుటుంబాలకు స్మశాన వాటికకు దారి కల్పించాలని కోరుతూ బ్రాహ్మణసంఘస్తులు మంగళ వారం అనంతపురం ఆర్‌డి పివివి మూర్తి,కమీషనర్ నర్సింహప్రసాద్‌లకు వినతిపత్రమందించారు. తమకు చెందిన స్మశానఘాట్ వద్దకు వందల ఏళ్ళుగా ముండ్లపొదల మద్యన నడిచివెళ్ళాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఘాట్ వరకు సిమెంటు రోడ్డు,వీధిదీపాల ఏర్పాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బ్రాహ్మణ సంఘ నాయ కులు శంకరశర్మ,మురళి,గిరి,నారాయణరావు, అశ్వర్థనారాయణలతో పాటూ పలువురు పాల్గొన్నారు.ఈ ప్రతిపాదనపై స్పందిస్తామని, సిబ్బందిని పంపి వివరాలు సేకరిస్తామని,కమీషనర్ నర్సింహప్రసాద్ హామీ ఇచ్చారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## డిపోకు కొత్త బస్సులు ఇప్పించండి

ఎమ్మెల్యే రామకృష్ణ డిఎం రామకృష్ణ విజ్ఞప్తి

వెంకటగిరి, జూన్ 25, ప్రభాతవార్త



ప్రయాణికుల సౌకర్యం కోసం కొత్త బస్సులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే రామకృష్ణకు ఆర్టీసి డిపో మేనేజర్ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. డిఎం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసారు. డిపోలో బస్సులు తక్కువగా ఉన్నాయని తెలిపారు. వెంకటగిరి ప్రజలకు వెసులుబాటుగా సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కలుగచేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ముఖ్యముగా నెల్లూరు, తిరుపతి రూట్‌లో ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విధంగా డిపోలో క్రితం బెంగుళూరు, చెన్నై, కల్పకామ్, వంటి దూర ప్రాంతాలకు వెంకటగిరి నుండి బస్సు సర్వీసులు ఏర్పాటు చేసి ప్రభుత్వనికి మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేసారు. అంతే కాకుండా డిపో అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వెంకటగిరి డిపో నందు హైర్ బస్సులు నిలిపి వేసి వున్నందున వాటి స్థానంలో ప్రయాణికుల సౌకర్యం కొరకు విజ్ఞప్తి చేయగానే తిరుపతి రిజనల్ మేనేజర్ వెంటనే స్పందించి ఎనిమిది బస్సులు కేటాయించారని డిఎం తెలియచేయగా ఎంఎల్ఏ ఫోన్ ద్వారా రిజనల్ మేనేజరుతో మాట్లాడగా వారు స్పందించి డిపోకు తగినన్ని బస్సులు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. డిపో సిష్టం సూపర్‌వైజర్ వాసు, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో సెక్రటరీ కెవి రత్నం పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విదేశీ విద్య పథకం కొనసాగింపుపై హర్షం

కోట, జూన్ 25 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విదేశీ విద్య పథకాన్ని పేరు మార్చి జగన్ విదేశీ విద్య పథకం కొనసాగించారని గూడూరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెంగల్‌రావు చెప్పారు. మంగళవారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు యధావిధిగా జగన్ విదేశీ విద్య పథకాన్ని తొలగించి అంబేడ్కర్ విదేశీ విద్యా పథకంగా పేరు పెట్టడం పట్ల దళిత నాయకులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆ మేరకు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశామని చెప్పారు.

## నేటి నుంచి తడకండ్రిగ పోలేరమ్మ జాతర

తడ, జూన్ 25 ప్రభాతవార్త

తడ మండలం తడకండ్రిగలో వెలసిన పోలేరమ్మ ఆలయంలో బుధ, గురువారాలలో వైభవంగా జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గత నాలుగేళ్లుగా ఇక్కడ పోలేరమ్మ జాతరను ఘనంగా జరుపుతున్నారు. తొలిరోజు బుధవారం ఉదయం అంబళ్లు పోయడం, మధ్యాహ్నం అక్కడికి దగ్గరలోని గ్రామదేవత చల్లాతమ్మకు గ్రామ పొంగళ్లు పెట్టడం చేస్తారు. రాత్రి పోలేరమ్మ ఊరేగింపు ఉత్సవాన్ని గ్రామంలో వైభవంగా నిర్వహిస్తామన్నారు. రెండోరోజు గురువారం కూడా కార్యక్రమాలు కొనసాగుతాయని, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. తడకండ్రిగతో పాటు సమీపంలోని ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల గ్రామస్థులు ఈ జాతరకు ఎక్కువ సంఖ్యలో తరలివస్తారని భావిస్తున్నారు.

## నేడు అధికారులతో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సమావేశం

చిట్టమూరు, జూన్ 25 ప్రభాతవార్త

చిట్టమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం మండల స్థాయి అధికారులు, క్రిందిస్థాయి సిబ్బందితో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సమావేశం నిర్వహిస్తారని ఎంపిడిఓ నాగరాజ తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులతో పాటు క్రిందిస్థాయి సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి తహశీల్దార్, ఎంపిడిఓ, ఏపీవో, ఏపీఎం, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీఓ, పిఆర్ ఏఇ, హౌసింగ్ ఏఇ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ, ఎలక్ట్రిసిటీ ఏఇ, ఇరిగేషన్ ఏఇ, ఆర్‌అండ్‌బి ఏఇ, ఏజీఓ, వెర్నటరీ డాక్టర్, ఎంఇఓతో పాటు సిబ్బంది, పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని ఆయన కోరారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జూన్ 25, ప్రభాతవార్త



పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. నియోజకవర్గంలోని ఎంఈఓలు ఎమ్మెల్యేని ఆయన నివాస గ్రామంలో కలిసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని ఎంఈఓలు ఎమ్మెల్యేని ఆయన నివాస గ్రామలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్నం భోజనం ఆదేశించారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నాశనం అయిందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం ఆదేశించారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నాశనం అయిందని తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఎంఈఓలో ఎమ్మెల్యే దృష్టికి వెళ్లారు. జూలై నెల 21వ తేది జరిగే అకాడమీ పోటీల కరపత్రాలు ఎమ్మెల్యే కురుగొడ్ల రామకృష్ణను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వెంకటేశ్వర్లు, బాబయ్య, జగదీష్, కె. వెంకటేశ్వర్లు, పిఆర్‌డిఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన పోలేరమ్మ ఆలయం మాజీ కమిటీ సభ్యులు

వెంకటగిరి, జూలై 25, ప్రభాతవార్త



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డిని శ్రీ పోలేరమ్మ తల్లి మాజీ కమిటీ సభ్యులు కలిసి శాలువా తో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పోలేరమ్మ ఆలయం మాజీ కమిటీ సభ్యులు రాణా వవిజయ, డబ్బా బబులు తదితరులు కలిశారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

దొరవారిసత్రం, జూన్ 25 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండలం కుప్పారెడ్డిపాళెం సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.వాకాడు ఎస్సీకాలనికి చెందిన పుచ్చలపల్లి కిరణ్,తనకుమారుడు సందీప్‌తో కలిసి మోటార్‌సైకిల్‌పై వాకాడు నుండి సూళ్ళూరుపేట మండలం ఉగుముడికి వెళుతుండగా మార్గమధ్యలో దొరవారిసత్రం మండలం కుప్పారెడ్డిపాళెం సమీపంలోనికి వచ్చేసరికి వెనుక నుండి అదేమార్గంలో వేగంగావస్తున్న కారు ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్‌ను ఢీకొంది. దీంతో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న పుచ్చలపల్లి కిరణ్,చందీప్‌లు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం తెలియజేశారు.విషయం తెలుసుకొన్న దొరవారిసత్రం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన కారుడ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. క్షతగాత్రులను 108సాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కిరణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసంనెల్లూరుకుతరలించారు.దొరవారిసత్రంపోలీసులుకేసునమోదుచేసిదర్యాప్తుచేస్తున్నట్లుతెలి పారు.

## ఏపీఆర్జేసీ ఎంఈసి గ్రూపులో నేరుగా ప్రవేశాలు

ప్రిన్సిపాల్ శారదా బాయ్ చౌదరి



వెంకటగిరి, జూన్ 25 ప్రభాతవార్త

ఏపీఆర్జేసీ మొదటి సంవత్సరం ఎంఈసి గ్రూపులో ఖాళీగా ఉన్న సీట్లకు నేరుగా ప్రవేశాలు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ శారదా బాయ్ చౌదరి తెలిపారు. 2024 ఏపిఆర్జేసి సెట్ పరీక్షకు అర్హులై ప్రస్తుత సీట్లు లభించని వారికి ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తామని ఆమె వివరించారు. ముందుగా వచ్చి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. 8712625075 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన కన్నావరం

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త



సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన మంత్రులను గాండ్ల తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు మర్యాదపూర్వకంగా కలసి శివయ్య తీర్ధప్రసాదాలను అందించారు. ఏపి మైన్స్, జియాలజీ, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లురవీంద్ర, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. ఈసందర్భంగా గాండ్ల తెలికుల సమస్యలను మంత్రుల దృష్టికి వివరించారు.

## బేకరిలను తనిఖీ చేసిన ఎంపీడీవో

కేవీబీ పురం, జూన్ 25 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కేవీబీ పురంలో ఆహార పదార్థాలు తయారు చేసే టిఫిన్లు, బేకరి షాపులు, ప్రయోజనాల స్టోర్స్ షాపులను ఎంపీడీవో రెడ్డయ్య, మండల ఈవోబీఆర్‌డీ దయాకర్, అంకయ్యలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రయోజనాల స్టోర్స్‌లో నూనెలను, పప్పులను కాలం చెల్లిన పదార్థాలను గుర్తించి వాటి లోపాలను కనుగొని వాటి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు అమ్మకూడదని షాపులు ముందు పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. ఈగలు వాలకూడదని అపరిశుభ్రత వల్ల విరేచనాలు ఎన్నో రకాల అంటు వ్యాధులు సీజనల్ వ్యాధులు ప్రజలకు సోకుతాయని దీనిపైన ప్రత్యేక శ్రద్ధ ప్రతి ఒక్కరికి బాధ్యతగా వహించాలని షాపుల యజమానులను ఎంపీడీవో హెచ్చరించారు.

## మద్యం బెల్టుషాపుతో తప్పని తిప్పలు

విజయపురం, జూన్ 25 ప్రభాతవార్త:

మండలంలోని మహారాజపురంలో మద్యం బెల్టుషాపు వలన ఇబ్బందులు తప్పడం లేదని మహారాజపురం దళితవాడ మహిళలు ఆరోపిస్తున్నారు. మండలంలోని కనకమ్మసత్రం ఆంధ్ర తమిళనాడు సరిహద్దు ప్రాంతం కావడంతో బెల్టుషాపు మద్యం వ్యాపారం యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వ మద్యం షాపులో రాత్రి వాచ్‌మెన్‌గా పని చేస్తూ సాపు మూసిన తరువాత మద్యం వ్యాపారం చేస్తున్నారని, వీటి వలన ప్రతి రోజు ఇంట్లో గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు లేకుండా నిరంతరాయంగా మద్యం లభించడంతో మందు బాబుల వికృత చేష్టలను భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

## మంచి పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలి

– జిల్లా యువజన సర్వీసులశాఖ మేనేజర్

విజయపురం, జూన్ 25 ప్రభాతవార్త





విద్యార్థులు మంచి పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా యువజన సర్వీసులశాఖ మేనే జర్ మోహన్‌కుమార్ పేర్కొ న్నారు. మంగళవారం మండ లంలోని మాధవరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పట్ల అవగా హన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం యువజనుల కోసం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంప్యాక్ట్ సీనియర్ ట్రైనర్ మాధవి, కళాశాల ప్రిన్సిపాల్ లలిత, ఐటీఐ సిబ్బంది పాల్గొన్నారు.

## మాస్టర్‌ప్లాన్ అమలుకు దుకాణాలను తొలగించండి

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయం త్వరలో అమలు చేయనున్న మాస్టర్ అమలుకు సంబంధించి అడ్డంకులను తొలగించాలని మంగళవారం ఆలయానికి చెందిన భద్రతా సిబ్బంది బిక్షాల గాలిగోపురానికి రంగుల గోపురానికి మధ్యలో ఉన్న దుకాణాలను తొలగించాలని వ్యాపారస్తులకు సూచించారు. 2017-2018లో మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి మొదటి దశలో చేపట్టే పనులకు సంబంధించి అంచనాలు, ప్రణాళికలు రూపొందించి టెండర్ల స్థాయికి తెచ్చారు. కానీ తరువాత ప్రభుత్వం మారటంతో మాస్టర్ ప్లాన్ అటకెక్కింది. బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించే భక్తులకు దుకాణదారులు అడ్డంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే కొందరు దుకాణ దారులు గొడుగులు ఏర్పాటు చేసుకొని భక్తుల దారికి అడ్డంగా కుర్చీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. దాంతో భక్తుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందనే విమర్శలు చోటు చేసుకున్నాయి. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్ ప్లాన్ అమలుకు ఇప్పటికే రూ.100కోట్లు వెచ్చించారు. కాబట్టి మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తే తప్ప ఇతర సమస్యలు పరిష్కారం కావు. కాబట్టి విజన్ గల యువ శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి ప్రణాళికా బద్దంగాయోచిస్తున్నారు. ఆలయం ఓ అభివృద్ధి నమూనాగా భక్తులకు అందించాలన్న లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారు. ఇక్కడకు వచ్చిన భక్తులు మళ్ళీ మళ్ళీ వచ్చే విధంగా వాతావరణం కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దుకాణం దారులకు మంగళవారం హెచ్చరికలు జారి చేసారు. రెండు మూడు రోజుల్లో తమంతట తామే దుకాణాలను తీసుకోవాలని సూచించారు.

## సుధీర్‌రెడ్డి ప్రమాణంతో మొక్కులు తీర్చుకున్న నేతలు

తొట్టంబేడు, జూన్ 25 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎంఎల్ఏగా బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా తొట్టంబేడు మండలానికి చెందిన చోడవరం పంచాయతీ సర్పంచ్ ఎర్రయ్య, టిడిపి బిసి సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్‌లు తిరుమల వెంకన్నకు తలనీలాలు సమర్పించి మొకుకలు తీర్చుకున్నారు. ఈసందర్భంగా బిసి నాయకుడు సురేంద్రయాదవ్ మాట్లాడుతూ తండ్రి బొజ్జల ఆశయాల సాధనతో పాటు ఆయన చివరి కోరికను నెరవేర్చే లక్ష్యంగా ఎన్నికల బరిలో దిగి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో ఏ ఏంఎల్ఏకు రాని మెజారిటీ సాధించి తన సత్తా చాటి శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా మారిందని హర్షం వ్యక్తం చేశారు. వీరితోపాటు మాజీ వైస్ ఎంపిపి చంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మైధిలి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల సృష్టికర్త సిఎం చంద్రన్న

తెదేపా నాయకులు

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త



గత 40సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుని దేశ సంపదను సరైన రీతిలో వినియోగించుకుంటూ మానవ వనరులకు తగిన ఉపాధి అవకాశాలు కలిగేలా చూడడానికి అవసరమైన ఉద్యోగాల సృష్టికర్త మన చంద్ర ఒక్కరే అని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెదేపా నాయకులు కొనియాడారు. ఈసందర్భంగా పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు డీఎస్సీ, ఫించన్ పెంపు, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌రద్దు, అన్న క్యాంటీన్ పునరుద్ధరణ, నైపుణ్య గణన అమలు చేయడానికి ప్రమాణ స్వీకారం రోజే సంబందిత ఫైల్స్‌పై సంతకాలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను మంత్రి వర్గం ఆమోదం తెలిపిన శుభతరుణంలో పూసలవీధిలోని కూడలిలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెదేపా పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుబుజ్జి, మాజీ వైస్‌చైర్మన్ మిన్నల్‌రవి, మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదితమోరే, బిసి విభాగం ప్రధాన కార్యదర్శి మునిరాజయాదవ్, మైనార్టీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్‌బాషా, షేక్.రియాజ్, బిసి విభాగం నాయకులు పూలశేఖర్, శివ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టడంలో సర్పంచ్‌ల సహకారం అవసరం

తొట్టంబేడు, జూన్ 25 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులను అరికట్టడంలో సర్పంచ్‌ల సహకారం ఎంతో అవసరమని ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. మంగళవారం తొట్టంబేడు పంచాయతీలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులతో మండల స్థాయి అధికారులు సమావేశమై పరిశుభ్రమైన త్రాగునీరు అందించడం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం, దోమలు వ్యాప్తిచెందకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం తదితర అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 30వ తేదీ వరకు సిబ్బంది ప్రతి గ్రామాన్ని సందర్శించి తాగునీటి పథకాలను పరిశీలించి క్లోరినేషన్ చేయించడం కాచి చల్లార్చిన నీటిని తాగే విధంగా తెలియజేయడం, పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడం తదితర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తద్వారా తాగునీటి పథకాల పరిసరాలను సందర్శించి వాటి నిర్వహణపై తగు సూచనలు ఇచ్చారు. అలాగే పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు డయేరియా వ్యాప్తి చెందకుండా ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించాల్సి ందిగా సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ సర్పంచ్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో ద స్కూల్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో దస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటినట్లు కరస్పాండెంట్ జనార్ధన్‌రావు జె.పవార్ తెలిపారు. ఈనెల 22 నుంచి 24వరకు విజయవాడ లోని శాతవాహన కాలేజీలో ఏపి రాష్ట్ర స్థాయి అంతర్‌జిల్లాల ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ విలువిద్య పోటీల్లో ద స్కూల్‌కు చెందిన కె.లోహితారెడ్డి అండర్-13లో ప్రథమస్థానం, అండర్-15లో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అలాగే ఎస్.పార్థిన్ అండర్-15లో ద్వితీయ స్థానంలో రాష్ట్ర స్థాయిలో నిలిచారని కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువిద్యకు మంచి భవిష్యతఉ్తు ఉందని తమ విద్యార్థులు ఒక్క విద్యలోనే కాకుండాఅన్ని రంగాల్లో రాణించేలా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు పి.విశాల, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో అన్ని వీధులు శుభ్రంగా ఉండాలి

ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలి
కమిషనర్ అధితి సింగ్

తిరుపతి కార్పొరేషన్, జూన్ 25, ప్రభాతవార్త



నగరంలోని అన్ని వీధులు శుభ్రంగా ఉంచాలని, ప్రతి రోజూ త్రాగునీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి నిర్ణీత సమయంలో పంపిణీ చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ అధితి సింగ్ సిబ్బందిని ఆదేశం చారు. మంగళవారం తెల్లవారుజామున నుండి నగరంలోని లీలా మహల్ కూడలి వద్ద ఉన్న మాస్టర్ గదిని పరిశీలించి హాజరు పట్టికను పరిశీలించారు. ప్రతి రోజూ అందరూ తప్పకుండా హాజరు నమోదు చేసుకుని విధులకు వెళ్లాలని అధికారులు ఆదేశించారు. లీలామహల్ కూడలి నుండి కరకంబాడి మార్గంలో ఇంటింటి చెత్త సేకరణ,పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పలు చోట్ల మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోయి ఉండడంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు. అక్కడ నుండి తిమ్మినాయుడుపాలెం వద్ద గల గోదాదేవి మార్గంలో యంత్రాల ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం జీవకోనలోని అంతర్గత వీధుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, కొన్ని చోట్ల మరమ్మతులు చేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గార్బేజ్ వలనరబుల్ పాయింట్ల వద్ద చెత్త తొలగింపు బ్లీచింగ్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు అన్ని ప్రతి రోజు శుభ్రం చేయాలని అన్నారు. సిబ్బంది చేతికి గ్లౌసులు, తదితరులు వినియోగించాలని అన్నారు. ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, నిర్ణీత సమయంలో నీరు పంపిణీ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్స్ చెంచయ్య, సుమతి, సచివాలయం కార్యదర్శులు, మేస్త్రీలు తదితరులు ఉన్నారు.

## రాస్‌లో కన్వర్జేషన్ సమావేశం

రేణిగుంట, జూన్ 25 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ ఇందిరానగర్ రాష్ట్రీయ సేవా సమితి(రాస్) కార్యాలయంలో మంగళవారం చైల్డ్ ఫండ్ ఇండియా సహకారంతో బాలల సంరక్షణపైజిల్లా స్థాయి కన్వర్జేషన్ సమావేశం జరిగింది. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు తమ అనుభవాలను పంచుకున్నారు. యువకులంతా బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో పర్యటించి ప్రజలకు బాలలసంరక్షణపై అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని ప్రాజెక్టు మేనేజర్ రమేష్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, లింగ వివక్షత, పిల్లలను దూషించడం తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలన్నారు. కార్యక్రమంలో డీసీపీయూ కల్పన, ఆర్‌పీఎఫ్ రామకృష్ణారెడ్డి, ఎస్ఐఆర్‌డీఎస్ హేమశేఖర్, బోలోత్సవం గురునాథం, వేమన విజ్ఞాన్ మునిలక్ష్మి, రియల్స్ కృష్ణమూర్తి, గుత్తివారిపల్లె ఎం.ఎస్.కె.తేజస్విని, వెంకటాపురం ఎం.ఎస్.కె.రాధిక తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్

తిరుపతి విద్య, జూన్ 25, ప్రభాతవార్త



కుప్పం పర్యటనకు గాను విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ డి. భారతి కుప్పంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ డి. భారతి ముఖ్యమంత్రికి మహిళా యూనివర్శిటీ గురించి చేసిన అభివృద్ధి పనుల గురించి తెలిపారు.

## రోడ్డు మలుపును పరిశీలించిన అధికారులు

సత్యవేడు, జూన్ 25 ప్రభాతవార్త:

సత్యవేడు పట్టణం నేతాజీ రోడ్డు ప్రధాన మార్గంలో మండపం వద్ద రోడ్డు మలుపును మండల అధికారులు పరిశీలించారు. మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శివయ్య, పంచాయతీ సెక్రటరీ రవి మునికుమార్, ఆర్‌అండ్‌బీ ఏఈ ఇజ్రాయిల్ తదితరులు నేతాజీ రోడ్డు మలుపును పరిశీలించారు. కాగా దశాబ్ద క్రితం డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర హైవే అధికారులు ఇక్కడ సిమెంటు రోడ్డును నిర్మించారు. అయితే రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా పిట్ట గోడలను నిర్మించకుండా సంబంధిత గుత్తేదారుడు చేతులెత్తేశారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ విగ్రహం మలుపు వద్ద సైడ్ పిట్టగోడలు లేకపోవడం, డ్రైనేజీ కాలువ ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ముందుకు వెళ్లాలంటే వీలుకాని పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటు ద్విచక్రవాహన దారులు కూడా పలుమార్లు డ్రైనేజీ కాలువలో పడి గాయాలు పాలైన సంఘటన అనేకం ఉన్నాయి. దీనిపై పలు మార్లు పత్రికల్లో ప్రత్యేక కతనాలు రావడంతో ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ రోడ్డుకిరువైపులా పిట్ట గోడలను నిర్మించి ప్రమాదాన్ని నివారించడానికి ప్రతిపాదనను సిద్ధం చేస్తున్నట్టు ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## వైభవంగా సంకటహార చతుర్థి

పుత్తూరురూరల్, జూన్ 25 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం బెస్తవీధిలో వెలసిన శ్రీ తరుణ గణపతి ఆలయంలో మంగళవారం సంకటహర చతుర్థి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిం చారు. ఉదయం ఆలయంలోని సూర్య భగవానుడు సుబ్రహ్మణ్య స్వామి మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో విఘ్నేశ్వర పూజ కలశ స్థాపన గణపతి హోమం, ప్రత్యేక హోమాలు చేశారు. స్వామివారికి భక్తులు కర్పూర హారతులు పూజలు చేశారు. పట్టణంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వినాయక స్వామికి జెండామాను వీధిలోని సెల్వ వినాయక స్వామికి బజారు వీధిలోని వినాయక స్వామి అలాగే మండల పరిధిలోని తొరూరు గ్రామంలో వెలసిన చేయవలసిన కూడా అభిషేకాలు,అ లంకరణలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## సత్యకుమార్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు

పుత్తూరురూరల్, జూన్ 25 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ఇండియా కూటమిలో భాగంగా బీజేపీకి ఏకైక వ్యక్తి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌కి మంత్రి పదవి దక్కడంతో నగరి నియోజకవర్గ కన్వీనర్ బాబు శాలువలతో సన్మానించారు. ఆయనకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి పదవి దక్కడంతో నగరి నియోజకవర్గ బీజేపీ నాయకులు కలిసి శాలువలతో సత్కరించారు. బీజేపీఅభిమానులుఉదయకుమార్, భీమునిరత్నం, మహేంద్రబాబు, జయరాం ఉన్నారు.

## రోడ్డుకు కోల్పోయి.. తమ స్థలాన్ని వారిదంటున్నారు

బాధిత రాజేశ్వరి కుటుంబం

తిరుపతి హెల్త్, జూన్ 25, ప్రభాతవార్త



దాదాపు నాలుగు దశాబ్దాలుగా కొర్లగుంట, సంజీవ్ గాంధీ కాలనీ, తిరుమల బైపాస్ రోడ్డు నందు తమకు చంద్రగిరి తహశీల్దార్ ఇచ్చిన రెండు సెంట్లు పట్టాలో వెంకటసుబ్బమ్మ కుటుంబం వారి స్థలాన్ని తిరుమల బైపాస్ రోడ్డుకు కోల్పోయి వెనకే ఉన్న తమ స్థలాన్ని వారి స్థలంగా సృష్టించి, మూడు దశాబ్దాలుగా కోర్టులో మగ్గుతూ.. చివరికి తమ స్థలంలోనే వెంకటసుబ్బమ్మ ఫ్యామిలీ ఇల్లు నిర్మించుకుంటున్నదని, నిర్ధారించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంకట సుబ్బమ్మ కడుతున్న ఇంటి కట్టడాన్ని అడ్డగించినా సుబ్బమ్మ ఫ్యామిలీ దౌర్జన్యానికి ఆఫీసర్లు వెనకడుగు వేశారని తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం రాజేశ్వరి, ఆమె కుటుంబం గోపికృష్ణ రెడ్డి వివరణ ఇచ్చారు. మీడియా ముందు వీరు మాట్లాడుతూ కనీసం ఈ గొడవ జరిగే స్థలంకు సంబంధించి సర్వే చేయాలని అధికారులు వెంకటసుబ్బమ్మ ఫ్యామిలీని కోరినా, వెంకట సుబ్బమ్మ ఫ్యామిటీ ప్రతిఘటిస్తూ, దైర్జన్యానికి పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇక్కడ ప్రతి స్థలానికి సర్వే నెంబర్ ఉందని వరుసగా ఉన్న పలువురి ప్లాట్లతో కలిపి నాయకులు సర్వే సెంబర్లు ఉన్నాయ న్నారు. దీని ప్రకారం సర్వే చేస్తే వెంకట సుబ్బమ్మ ప్లాట్ రోడ్డుకు పోయినట్లు స్పష్టమవుతుందని వివరించారు.

## స్విమ్స్ యూనివర్శిటీ న్యూరాలజీ విభాగంలో

రెండు పోస్టులు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి హెల్త్, జూన్ 25, ప్రభాతవార్త

స్విమ్స్ న్యూరాలజి విభాగం నందు ఫండెడ్ హాస్పిటల్ ఆధారిత స్ట్రోక్ రిజిస్ట్రీ ప్రాజెక్స్‌కింద రెండు తాత్కాలిక కాంట్రాక్ట్ పోస్టుల కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్విమ్స్ రిజిస్ట్రార్ డా. ఆపర్ణ ఆర్ బిట్లా తెలియజేశారు. సంబంధిత కాంటాక్ట్ పోస్టు నియామకం మొదటిలో 6 నెలల వరకు ఉంటుంది. దీనిని అవసరాన్ని బట్టి మరింత పొడగించబడుతుందన్నారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ జూలై 4వ తేది ఉదయం 10 గంటలకు కమిటీ హాల్, తిరుపతి స్విమ్స్ నందు జరుగుతుందన్నారు.

## అక్షరాభ్యాసానికి విరాళం

శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సామూహిక అక్షరాభ్యాసానికి దాతల నుంచి విరాళాలు అందుతున్నాయి. ప్రతి ఏడాది ఆల యంలో నిర్వహించే సామూహిక అక్షరాస్యానికి పట్టణంలోనూ, పరిసర గ్రామాల నుంచి విద్యార్థులు విశేష సంఖ్యలో హాజరౌతారు. ఈనేపథ్యంలో బుధవారం జరిగే సామూహిక అక్షరాస్యత కార్యక్రమాలకు పట్టణానికి చెందిన వియస్ వెంకటముని పెట్రోల్ బంక్ యాజమాన్యంకు చెందిన మహేష్ విద్యాకిట్‌లను ఉచితంగా అందించారు. వీటిని బుధవారం విద్యార్థులకు అందజేస్తారు. ఈ కిట్‌లో పలక, పుస్తకాలు, బలపాలు, పెన్నులను ఏర్పాటు చేసారు. వాటిని మంగళవారం మహేష్‌వారి సహచరులు ఆలయ కార్యనిర్వహణాధికారికి ఎస్ వి నాగేశ్వరరావుకు అందించారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఏసి మలికార్జున్ ప్రసాద్, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, అకౌంటెంట్ రవి తదితరులు పాల్గొన్నారు. దాతలకు ఇఓ ధన్యవాదాలు తెలుపుతూ ప్రత్యేక దర్శనాలు స్వామి అమ్మవార్ల ప్రసాదాలు అందించారు.



మంగళవారం కుప్పం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

తిరుపతిరూరల్, ప్రభాతవార్త

# తిరుపతి డివిజన్

## శివయ్య సేవలో ఎచ్చర్ల శాసనసభ్యుడు

శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని మంగళవారంఎచ్చర్లశాసనసభ్యుడునడుకుదిటి ఈశ్వర రావు కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. వారికి ఆల యమర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఎఇఓ సతీష్ మాలిక్ వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లఆలయాల్లోఅంతరాలయదర్శనం చేసుకున్నారు. వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. తీర్థ ప్రసాదాలు అందించారు.

## టిడిపి నేతలు అన్నదానం

పుత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త :



ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నగరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గాలి భానుప్రకాశ్ గెలిచిన సందర్భంగా పట్టణంలోని టిడిపి నాయకులు మంగళవారం అన్నదానం చేశారు. గేట్‌పుత్తూరులోని గాంధీనగర్‌లో లక్ష్మీ వినాయకస్వామి గుడి వద్ద పేదలకు భోజనం పెట్టారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, నాయకులు డి.ఎన్.ఏలుమలై (అమ్ములు), డి.ఎస్.గణేష్, బాబ్జీ, వెంకటేశ్, అరుణాచలం, బాబు, సాయి, మురళి, హరి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, జూన్ 25 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం నుంచి రోజుల కుప్పం పర్యటకు వచ్చిన నేపథ్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎమ్మెల్యే తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్‌లు మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎంను సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.

## చేతిబోర్లకు మరమ్మతులు పూర్తి- వార్త ప్రభావం

నారాయణవనం, జూన్ 25 ప్రభాతవార్త :

మండలంలోని పాలమంగళం ఉత్తరపుకండ్రిగ చేతిభోర్లు 3 మరమ్మతుకు నోచుకోవడం లేదని స్థానికులు ఫిర్యాదు చయడంతో సోమవారం వార్త దినపత్రికలో కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈ వార్త కథనానికి స్పందించి పంచాయతీ కార్యదర్శి బాల ఆదిత్య మంగళవారం ఉదయం మరమ్మతు పనులను చేపట్టారు.

## ఘనంగా భాష్యం పాఠశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

తిరుపతి విద్య, జూన్ 25, ప్రభాతవార్త



స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న బాలాజీ కాలనీలో గల భాష్యం బృహస్పతి క్యాంపస్‌లో జోనల్ ఇంచార్జి ఎల్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో 2023 -24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకి సన్మాన వేడుకలు, ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరుపతి డిఎస్‌పి రవి మనోహరాచారి, జోనల్ ఇన్చార్జి లక్ష్మణరావు విచ్చేశారు. డిఎస్‌పి మాట్లా డుతూ కాలం ఆయుష్మాన్ తిరిగి రావని ప్రతి ఒక్కరు గుర్తింపు కోసం కష్టపడి ఇష్టపడి చదవాలని, ధనం కంటే గుర్తింపు గొప్పదని ప్రతి విద్యార్థి ఆరవ తరగతి నుండి ఉన్నత చదువులు చదవడానికి 13 సంవత్సరాలు సమయం పడుతుందని, ఈ 13 సంవత్సరాలు కష్టపడి చదివితే మిగిలిన జీవితం అంతా కూడా సుఖంగా జీవించవచ్చునని తెలిపారు. పదవ తరగతి 590 నుండి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను, అత్యధిక మార్కులు 597 మార్కుల తెచ్చుకున్న విద్యార్థినినీ సన్మానించారు. ఈ కార్యక్ర మంలో భాష్యం పూర్వ విద్యార్థులు నూతన విద్యార్థులను సంతోషంగా ఆహ్వానించారు. భాష్యంప్రధాన ఉపాధ్యాయులునేతాజీ, శ్రీనివాసులు, ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ ఒడిలోనే ఉండాలి

ఎంఈఓ బాబ్జి

పాకాల, జూన్ 25, ప్రభాతవార్త



ఒడి ఈడు పిల్లలందరూ ఒడిలోనే ఉండాలని తిరుపతి జిల్లా పాకాల మండలం విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. మంగళవారం స్థానిక మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ఒడిలో చేర్చుకోవడం కోసం నేను ఒడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు ఆయా ఆవాస ప్రాంతాలలో ఒడి ఈడు పిల్లలను ఒడిలో చేర్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరాలని అన్నారు. ఎంఈఓ 2 లింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగేటట్లు ఉపాధ్యాయులు కష్ట పడాలని కోరారు. అదే విధంగా ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగుల విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించుకోవాలని అన్నారు. అందువల్ల ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్‌పిలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపిస్తే ఉపేక్షించను

- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

రేణిగుంట, జూన్ 25 ప్రభాతవార్త:

రేణిగుంట పంచాయతీ మండలంలోని ఇతర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించి ప్రజలకు అంటు రోగాలు సంక్రమిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించనని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. రేణిగుంట పంచాయతీలో గత వారం రోజులుగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు సిబ్బంది రేణిగుంట పట్టణంలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించారు. డ్రైనేజీలను, కాలువలను, వాటర్ హెడ్ ట్యాంకులను, వాటర్ సంపును శుభ్రం చేయించారు. వాటర్ ట్యాంకుల్లో క్లోరినైజేషన్ భాగంగా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పంచాయతీలో నీటి సమస్య రాకుండా కొత్తగా పంచాయతీ వాటర్ వర్క్ సిబ్బంది ద్వారా పీవోపీఆర్‌డీ నాగరత్నమ్మ పర్యవేక్షణలో వివిధ ప్రాంతాలల్లో నాలుగు బోర్లు వేశారు.

## గ్రామ సచివాలయంలో పట్టపగలే దొంగలు పడ్డారు

-కంప్యూటర్ సామాగ్రిని దోచుకెళ్ళిన కేటుగాళ్లు

-కేవలం రూ.12వేలు ఖరీదు చేసే ఎక్ట్రానిక్ వస్తువులు అపహరించారని ఫిర్యాదు

తిరుపతిరూరల్, జూన్ 25 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ మల్లంగుంట గ్రామ సచివాలయంలో పట్ట పగలే దొంగలు చొరబడి, రూ.12వేల రుపాయాలు ఖరీదు చేసే ఎక్ట్రానిక్ వస్తువులు అపహరించారని పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు ముత్యాలరెడ్డిపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. మల్లంగుంట గ్రామ సచివాలయంలో శనివారం చోరీ జరిగితే సోమవారం సాయంత్రం పోలీసు స్టేషన్‌లో కార్యదర్శి ఫిర్యాదు చేయడంపై సర్వత్ర విమర్శలు వెలువేత్తుతున్నాయి. గ్రామ సచివాలయంలో రెండు కంప్యూటర్స్, రెండు సిపియులు, రెండు ప్రింటర్స్ తస్కరించగా...వాటి విలువ కేవలం రూ.12వేల రుపాయాలేనని ఎఫ్ఐఆర్‌లో పంచాయతి కార్యదర్శి పేర్కొనడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మల్లంగుంట సచివాలయంలోని దొంగలు ఎల చొరబడ్డారు అనే విషయంపై చాలా అనుమానాలు ఉన్నాయని స్థానికులు వ్యక్తం చేసారు. సచివాలయం బీగాలు బద్దలు కొట్టలేదు, కిటికీ ఊసలు వంచలేదు...గోడలు బద్దలు కొట్టలేదు...కానీ సచివాలయం ఉన్న రెండు కంప్యూటర్స్, రెండు సిపియులు, రెండు ప్రింటర్స్ ఎలా మాయం అయ్యాయని, ఇంటి దొంగలే అరాచకాన్ని పాల్పడ్డారా! అనే సందేహాలు స్థానికులు వెల్లబుచ్చుతున్నారు. చోరీకి గురైన కంప్యూటర్స్, ప్రింటర్స్ విలువ కేవలం రూ.12 రుపాయాలేనా! అని...మేము రూ.12వేల రుపాయాలు చెల్లిస్తాం...రెండు కంప్యూటర్స్, రెండు సిపియులు, రెండు ప్రింటర్స్ తెచ్చి ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తిరుపతిరూరల్ మల్లంగుంట గ్రామ సచివాలయం తాళాలు భద్రత దృష్ట్యా గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, పంచాయతి బిల్లు కలెక్టర్ దగ్గర మాత్రమే మూడు సెట్స్ ఉన్నాయని....వీరికి తెలియకుండా....తాళాలు బద్దలు కొట్టకుండా ఎక్ట్రానిక్ వస్తువులు ఎలా మాయం అయ్యాయని...దీనిపై సమగ్ర ధర్యాప్తు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హంద్రీ-నీవా కాలువలు పరిశీలించిన సిఎం చంద్రబాబు

## -పనులపూర్తికి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశాలు !

శాంతిపురం, జూన్ 25 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం మండలపరిధిలోని కర్లగట్ట పంచాయతీ జల్లిగానిపల్లి, చిన్నారిదొడ్డి గ్రామాల వద్ద ఉన్న హంద్రీ-నీవా కాలువల పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 2019 ఎన్నికలకు ముందు వరకు దాదాపు 87శాతంకు పైగా హంద్రీ-నీవా కాలువల పనులు పూర్తయిన విషయం విదితమే. అప్పట్లోనే సిఎం చంద్రబాబునాయుడు వి.కోటలో కృష్ణాజలాలు ప్రారంభించారు. తదనంతరం ఐదేళ్ల వైకాపా పాలనలో పనులు పూర్తిస్థాయిలో చేపట్టలేదు. గత ఫిబ్రవరి నెలలో మాజీ సిఎం జగన్ రామకుప్పం మండలం రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు ప్రారంభించారు. మరుసటి రోజుకే జలాలు ఆవిరైన విషయం విదితమే. అనంతరం మార్చి నెలలో ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడు స్వయంగా రాజుపేట వద్దకు వెళ్లి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలు పరిశీలించి సిఎం జగన్ కుప్పం రైతులకు ద్రోహం చేశారని ఆగ్రహించారు. ఈ నేపథ్యంలో మరలా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సిఎం చం ద్రబాబునాయుడు హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు కుప్పానికి తరలించాలని నిర్ణయించుకుని తొలి ప్రాధాన్యత ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్వయానా తానే పనులు ఆగిపోయిన హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలను పరిశీలించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రస్తుత స్థితిగతులు అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా అక్కడే ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. కాలువల నిర్మాణాల పూర్తికి అంచనాలు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబునాయుడు అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబు, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.



జల్లిగానిపల్లి వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలు పరిశీలిస్తున్న సిఎం

## పదేపదే వసతిపొందే వారి వివరాలివ్వండి

### -భక్తులకు సంతృప్తికర వసతి సేవలు -టిటిడి ఈఓ శ్యామలరావు



తిరుమల, జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి: భక్తుల పేరుతో పదేపదే గదులు పొందుతున్న వ్యక్తుల వివరాలు ఇవ్వాలని, సిఫార్సులపై గదులు పొందుతున్న విధానం తెలియజేయాలని టిటిడి ఈఓ జె.శ్యామలరావు వసతి కల్పనవిభాగం అధికారులను ఆదేశించారు. భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు అందించాలని సూచించారు. తిరుమలలో ఎన్ని గదులు అందుబాటులో ఉన్నాయి, ఎంతమంది యాత్రికులకు వసతి కల్పించవచ్చనే వివరాలు రాబట్టారు. మంగళవారం ఉదయం గోకులం అతిదిగృహంలో ఈఓ శ్యామలరావు జెఈఓలు వీరబ్రహ్మం, గౌతమి, వసతికల్పన విభాగం డిప్యూటీ ఈఓలు పి.హరీంద్రనాథ్ (ఆర్1) భాస్కర్(ఆర్2), ఓఎస్‌డి సత్రేనాయక్, ఐటి విభాగం శేషారెడ్డి, సందీప్‌రెడ్డి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి తదితరులుతో కలసి గదులు భక్తులకు అందించే విధానం తెలుసుకున్నారు.

## తిరుచ్చి వాహనంపై "కల్యాణ వెంకన్న"



చంద్రగిరి, జూన్ 25 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణంను పురస్కరించుకుని మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ సిబ్బంది చెంగయ్య, రాజశేఖర్, రవిచంద్రన్, డాక్టర్ ఉదయ్‌తేజ, జమేదర్ మంకు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం:కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 25 ప్రభాతవార్త: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అన్నింటిని చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధితి సింగ్ తెలిపారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు తెలుపుతున్న సమస్యలన్నీ సహేతంగా ఉన్నాయని, ఆయా సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తామన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ తులసేంద్ర, వైస్ ప్రెసిడెంట్ దొరస్వామి, జనరల్ సెక్రెటరీ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ సమస్యలపై గత కొంతకాలంగా తెలియజేస్తూ అధికారులు స్పందించకపోవడం విచారకం`మన్నారు. ముఖ్యంగా ఈఎస్ఐ, ఈపీఎఫ్, బీమా సౌకర్యాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆప్కాస్‌లో చేరకముందు పనిచేసిన 90 మంది కార్మికులకు చెల్లించిన బకాయిలు వెంటనే చెల్లించాలని, తిరుపతి బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య కార్మికుల స్థూపాలను తొలగించారని, వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని, గత సంవత్సరం సెప్టెంబర్ నుండి జీతాలు లేకుండా పనిచేస్తున్న కొతమంది డ్రైవర్లను ఆప్కాస్‌లో చేర్చి జీతాలు చెల్లించాలని, వాహనాలకు ఎఫ్సీ చేయించాలని కొన్ని వార్డుల్లో మాస్టర్ పాయింట్లు లేవని, కొన్ని మాస్టర్ పాయింట్లలో టాయిలెట్లు లేవని, కొన్ని మాస్టర్ పాయింట్లలో టాయిలెట్లు లేవని వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యలు పెండింగ్‌లో ఉన్నదని దాన్ని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రదీప్, ఉమాపతి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీల ఆందోళన

### - లక్షలాది రూపాయలు గోల్‌మాల్‌పై విచారణ జరపాలి



కోట, జూన్ 25 ప్రభాతవార్త : కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం కూలీలు మంగళవారం ఏపీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కూలీలు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు రాకపోయినా అటువంటి వారికి బ్యాంకుల్లో నగదు జమ చేస్తున్నారని ఆరోపించారు. కూలీ పనులకు రాకపోయినా కమీషన్లు ఇస్తే పనులకు వచ్చినట్లు నమోదు చేసుకొని ఆ నగదును బ్యాంకుల్లో జమ చేస్తున్నారని ఆరోపించారు. లక్షలాది రూపాయలు ఉపాధి హామీ పథకంలో గోల్‌మాల్ జరిగిందని వారు ఆరోపించారు. ఊనుగుంటపాలెంలో ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

**ఎపిఓ వివరణ:**

ఊనుగుంటపాలెం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు ఆందోళన చేపట్టడంపై ఎపిఓ పూర్ణిమను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, అక్కడ అవకతవకలు జరిగాయని ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులును మార్చాలని కూలీలు డిమాండ్ చేయడంతో ఫీల్డ్ ఆఫీసర్‌ను తొలగించినట్లు తెలిపారు. గతంలో జరిగిన అవకతవకలకు సంబంధించిన రికార్డులు చూపించాలని కూలీలు అడిగారని చెప్పారు.

## సిఎం చంద్రబాబుపై జనం పూలవర్షం



శాంతిపురం, జూన్ 25 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రజలు పూలవర్షం కురిపించారు. పిఇఎస్ వైద్య కళాశాల నుంచి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల పరిశీలన నిమిత్తం కారవాన్‌లో వచ్చిన సిఎం చంద్రబాబునాయుడుకు అడుగడుగునా జనం బ్రహ్మరథ ం పట్టారు. కడపల్లి, ఏడోమైలు, పోడూరు తదితర చోట్ల సిఎం చంద్రబాబుపై పూలవర్షం కురిపించారు. భారీ గజమాలతో సిఎంను సత్కరించారు. సిఎం చంద్రబాబును చూసేందుకు జనం రోడ్ల వెంబడి ఎదురుచూస్తూ ఉత్సాహంగా కన్పించారు. సిఎం చంద్రబాబుకు మహిళలు హారతులు పట్టారు.

## శ్రీసిటీని సందర్శించిన జపాన్ కాన్సుల్ జనరల్

### పెట్టుబడి అవకాశాలు వ్యాపార ప్రయోజనాలపై ఆరా



సత్యవేడు, జూన్ 25 ప్రభాతవార్త: చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్‌గా ఇటీవలనూతన బాధ్యతలు చేపట్టిన తకాహషి మునియో మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీలో పెట్టుబడుల అవకాశాలు, వ్యాపార ప్రయోజనాల గురించి ఈ సందర్భంగా రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు వివరించారు. దేశంలో రెండవ అతి పెద్ద జపనీస్ ఇండస్ట్రీయల్ టౌన్‌షిప్ శ్రీసిటీగా పేర్కొన్న ఆయన ఆటో మొబైల్, ఇంజనీరింగ్, లాజిస్టిక్ వంటి వివిధ రంగాల్లో ఖ్యాతి గడించిన 30 పైగా జపనీస్ పరిశ్రమలు ఇక్కడ కొలువుతీరాయని అన్నారు. ఈ పరిశ్రమలన్నింటిలో కలిపి రూ.16 కోట్ల పెట్టుబడులు, సుమారు 20 వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని తెలిపారు. కాన్సుల్ జనరల్ సందర్శన శ్రీసిటీకి చాలా ముఖ్యమైనదన్న ఆయన దీని ఫలితంగా మరిన్ని జపాన్ కంపెనీలు ఇక్కడకు తరలివస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజలకు ఉత్తమ సేవలు అందించండి

### కౌన్సిలర్లకు సూచించిన ఆర్.కె.రోజా

పుత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త : అధికారంలో వున్నా లేకపోయినా ప్రజలకు సేవలందించడంలో ఎపుడూ ముందుండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. మంగళవారం నగరిలోని తన నివాసంలో వైకాపాకు చెందిన పుత్తూరు మునిసిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లు, కౌన్సిలర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పుత్తూరు మునిసిపాలిటీలో వైసిపి అధికారంలో వున్నందున ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలైన వీధి దీపాలు, మంచినీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున పట్టణంలో అపారిశుధ్యం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఛైర్మన్ ఆనంగి హరి, వైస్‌ఛైర్మన్లు డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్ పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కాణిపాకంలో వైభవంగా సంకటహర గణపతివ్రతం



కాణిపాకం, జూన్ 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో మంగళవారం సంకటహర గణపతి వ్రతంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం చతుర్ధి రోజున ఈవ్రతంను నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో అర్చకులు ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయం నుండి అలంకరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ స్థానిక ఆస్థాన మండపంకు తీసుకువచ్చి వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు రెండు దఫాలుగా ఈవ్రతాన్ని నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరపున తీర్థప్రసాదములను అందజేశారు. పవిత్రమైన సంకటహర చతుర్ధి వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆస్థాన మండపం కిక్కిరిసింది. దీనితో ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు వాసు,కోదండపాణి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విష్ణుష్, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహాలను పరిశీలించిన మేయర్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 25 ప్రభాతవార్త : తిరుపతి చెన్నారెడ్డి కాలనీలో మంగళవారం ఉదయం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాలను కార్పొరేటర్లు, నగర పాలక అధికారులతో తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పరిశీలించారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం ఉదయం చెన్నారెడ్డి కాలనీలో ఉన్న బాలికల వసతి గృహాలలో బాత్రురూములు, త్రాగునీరు, వంట గది, ఆహార పదార్థాలను పరిశీలించారు. అక్కడున్న అధికారులను, బాలికలను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్, అధికారులు తెలియజేస్తూ వివిధ జిల్లాల నుంచి 120 మంది పైన ఉన్న వసతి గృహాల్లో ఉంటున్నారని వారికి నీరు సరిపోవడం లేదని తెలుగు గంగ నీరు, త్రాగు నీరు బోరు ఏర్పాటు చేయాలని నగర మేయర్‌ని కోరడం జరిగింది. మేయర్ శిరీష నేటి నుండి ట్యాంకులు ఏర్పాటు చేస్తామని, అధికారులతో సమీక్ష నిర్వహించి శాశ్వత పరిష్కారం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పునిత వెంకటేష్, నాయకులు రాజేష్, వెంకటేష్, అరుణ్ కుమార్, డిఈ స్రవంతి, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్దశి హోమాలు: అభిషేకాలు



శ్రీకాళహస్తి, జూన్ 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద మంగళవారం సంకట చతుర్థశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఇఓ ఏకాంబరం హాజరైన పూజల్లో గణపతి హోమాలను ఏర్పాటు చేసారు. గత పాలక మండలి ఆలయంలో పలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే సంకటహర చతుర్థశి ఏర్పాటు చేసారు. ఆలయంలోని మహిమాన్వితుడై అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. ఆలయార్చ కులు, వేదపండితులు కలశ స్థాపన గావించారు. శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. పూజలను వేదపండితులు అర్ధగిరి స్వామి, అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాసులు ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, నాగభూషణం, వేదపండితులు శ్రీవత్సవ, అర్చకులు అనిల్‌శర్మ, పరిచారకులు రాజేశ్ శర్మ, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## వేడుకగా గంగమ్మజాతర ఐదవవారం ముగింపు



తిరుపతి, జూన్ 25ప్రభాతవార్త: తిరుపతినగర గ్రామదేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో జాతర తరువాత ఐదవ మంగళవారం ప్రధాన జాతరను తలపింపజేసింది. అమ్మవారికి వేకువ జామున నుండి భక్తులు పొంగళ్ళు పెట్టి, పూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి జాతరను తలపించేలా రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు కెఎన్ రాజా, కస్పా పద్మనాభం, జయసింహారెడ్డి, ఈశ్వర్, సాయిప్రసాద్, బ్రహ్మానంద రెడ్డి, సుబ్రమణ్యం, రాజశేఖర్, గంగయ్య, లావణ్య, జయమ్మ, సరస్వతి, ధనమ్మ, జయలక్ష్మి, కోదండపాణి తదితరులు శరీరానికి గంధం రాసుకుని తలకు రిబ్బన్లు కట్టుకుని వివిధ రకాల వేషధారణలతో సారెను తీసుకువచ్చారు. మంగళవాయిద్యాల నడుమ, కళాకారులు నృత్యాలతో అమ్మవారి ఆలయం చేరుకున్నారు.

## కలుషిత నీరు తాగడం వల్లే విద్యార్థులకు అస్వస్థత

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్ఎం



గూడూరు, జూన్ 25 ప్రభాతవార్త : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులోని గిరిజన గురుకుల పాఠశాలను ఇన్చార్జి కలెక్టర్ ధ్యాన చంద్ర హెచ్ఎం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత రెండు రోజుల క్రితం హాస్టల్‌లో కలుషిత నీరు త్రాగడంతో సుమారు 20 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిలో ప్రస్తుతం 6 మంది విద్యార్థులు నెల్లూరు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉండడంతో హాస్టల్‌కు తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. పాఠశాలలోని ఆర్‌వో ప్లాంట్, బోరును తనిఖీ చేశారు. పాఠశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కలుషితం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. మిగిలిన విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తోటి విద్యార్థులందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు త్రాగునీటిని బయట నుండి తీసుకువచ్చి విద్యార్థులకు అందజేయాలని అధికారులను సూచించారు. ఆయన వెంట గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎంఅండ్‌హెచ్ఓ శ్రీహరి, పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాజశేఖర్, ఎంఈవో సనత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డిఈ నంద కుమార్, ఐటిడిఏ పివో రాణి, రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూధన్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన భానుప్రకాశ్



పుత్తూరు, జూన్ 25 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ స్వాగతం పలికారు. కుప్పం పర్యటనలో వున్న సిఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నగరి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించిన భానుప్రకాశ్‌ను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

## సియం చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం



గుడుపల్లి, జూన్ 25 ప్రభాతవార్త : 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టిన అనంతరం సొంతనియోజకవర్గం కుప్పం పర్యటనకు విచ్చేసిన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. మధ్యాహ్నం 1గంటకు సియం చంద్రబాబు నాయుడు హెలీకాప్టర్‌లో పిఇయస్ వైద్యకళాశాల హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. ఈసందర్భగా రాష్ట్ర రవాణా క్రీడలశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, అనంతపురం రేంజ్ డిఐజిషిమోషి, జిల్లా యస్‌పీ మణికంఠ చెందోలు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, యంయల్‌సి కంచర్లశ్రీకాంత్, యంయల్ఎలు యన్.అమరనాథ్‌రెడ్డి, గురజాల జగన్‌మోహన్, థామస్, గాలి భానుప్రకాష్, కె.ఆదిమూలం, పులివర్తి వెంకటమునిప్రసాద్, మాజీ యంయల్సీ రాజనరసింహులు, శ్రీనివాసులు, మాజీయంయల్ఎలు సి.కే జయచంద్రారెడ్డి, సుగుణమ్మ, బాబు, గాంధీ, నేతలు చల్లాబాబురెడ్డి, తదితర నేతలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. సియం చంద్రబాబు నాయుడును చూసేందుకు పెద్దఎత్తున కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పిఇయస్ కళాశాల వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా సియం చంద్రబాబు ప్రజలకు అభివాదం చేశారు అనంతరం శాంతీపురం మండల పర్యటనకు బయలు దేరగా మార్గ మధ్యమంలో ప్రజలు సియం చంద్రబాబుకు ఘనస్వాగతం పలుకుతూ భానసంచాకాలుస్తూ భారీ ఘజమాలతో సత్కరించి పూలవర్షంకురిపించారు.

## కోదండరామునికి ఘనంగా వసంతోత్సవం, చక్రస్నానం

### -వైభవంగా ధ్వజారోహణం, ఏకాంతసేవ



తవణంపల్లె, జూన్ 25 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వసంతో త్సవం, చక్రస్నానంలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఈకార్యక్రమానికి టి.పుత్తూరుకు చెందిన పిఎం. రవిచంద్రారెడ్డి కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి అలంకరించి అర్చకులు ప్రత్యేకపూజలతో ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే తిరుమంజనం, పాలాభిషేకం నిర్వహించగా మధ్యాహ్నం మోహినిఉత్సవం నిర్వహించారు. అలాగే సాయంత్రం స్వామి, అమ్మవార్లను అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం వసంతోత్సవం, చక్రస్నానం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం రాత్రి ధ్వజావరోహణం కార్యక్రమంను నిర్వహించారు. అలాగే రాత్రి టి.పుత్తూరుకు చెందిన కంచెర్ల బాబునాయుడు అండ్ బ్రదర్స్ ఉభయదారులుగా ఏకాంతసేవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు. దేవస్థానంలో మంగళవారం జరిగిన వసంతోత్సవం, చక్రస్నానం కార్యక్రమాలతో నవరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా ముగిశాయి. బుధవారం నుండి ప్రత్యేక ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## శ్రీ తాతయ్యగుంట అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్



తిరుపతి కార్పొరేషన్, జూన్ 25 ప్రభాతవార్త : తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ముత్యాలతో ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఏర్పాటు చేసారు. తిరుపతి గంగ జాతర తర్వాత వచ్చే ఐదోవ మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ముత్యాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మంగళవారం ఉదయం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేసారు.


